క్లుప్తంగా

కిడ్నీ రోగికి ఆర్థిక సాయం



బాధితురాలికి సాయం అందజేస్తున్న నాయకులు

గాజువాక: కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న బలివాడ విజయకుమారికి గాజువాక శిష్టకరణ సంఘం నాయ కులు రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో శిష్ట కరణ సంఘం నాయకులు బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, కరకవలస గౌరీ ప్రసాదరావు, నాగుమంత్రి వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

కుంచుమాంబకు పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి దంపతులు

పెదగంట్యాడ: జీవీఎంసీ 75వ వార్డు పెదగంట్యాడలో వేంచేసియున్న కుంచుమాంబ అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు. అమ్మవారిని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, రాధ దంపతులు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి దంపతులు, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి దర్శించుకున్నారు.

77వ వార్డు సమస్యలపై మేయర్‌కు వినతి

పెదగంట్యాడ: జీవీఎంసీ 77వ వార్డు పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి మేయర్ గొలగాని హరి వెంకటకుమారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ పలు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మేయర్ సానుకూలంగా స్పందించారని సూర్యకుమారి తెలిపారు.

డివైడర్ పైకి దూసుకుపోయిన ట్రాలర్



ఆటోనగర్ వద్ద డివైడర్‌పై ట్రాలర్

అక్కిరెడ్డిపాలెం: ఐరన్ దిమ్మెలతో వెళ్తున్న ట్రాలర్ ఆటోనగర్ సిగ్నల్ పాయింట్ వద్ద డివైడర్ పైకి దూసుకుపోయింది. ఘటనకు సంబంధించి గాజువాక ఎస్ఐ కొల్లి సతీష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ నుంచి విశాఖ పోర్టుకు ఐరన్ బ్లూమ్స్‌తో వెళ్తున్న ట్రాలర్ పాతగాజువాక నుంచి షీలానగర్ వైపు వెళ్తుండగా, ఆటోనగర్ సిగ్నల్ పాయింట్ వద్ద రెడ్ సిగ్నల్ పడింది. సిగ్నల్ పడటంతో ఆగవల్సిన లారీ, అదుపు తప్పి డివైడర్‌పైకి ఎక్కేసింది. ఆ సమయంలో ట్రాలర్ లారీలో డ్రైవర్ ఒక్కరే ఉన్నాడని, అతనికి ఏమీ కాలేదని తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ సతీష్ పరిస్థితిని సమీక్షించారు. లారీ యాజమాన్యం, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాలర్‌తో లారీని తొలగించారు.

తప్పిన ప్రమాదం

అక్కిరెడ్డిపాలెం: ఆర్టీసీ బస్ సడెన్ బ్రేక్ వేయడంతో, వెనుక వస్తున్న ఐదు వాహనాలు ఒకదానినొకటి ఢీకొన్నాయి. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ప్రమాదం జరగలేదు. వివరాలివి.. గాజువాక నుంచి షీలానగర్ వైపు వస్తున్న మార్గంలో గ్లోబెక్స్ ఎదురుగా రెండు కార్లు రోడ్డుపై ఆగి ఉండగా వెనుక నుంచి వస్తున్న ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ఆ కార్లను తప్పించబోయింది. ఈ క్రమంలో ఆ బస్సు వెనుక వస్తున్న ఆర్టీసీ బస్సు సడెన్ బ్రేక్ వేయడంతో, దాని వెనుక వస్తున్న మూడు కార్లను వాటి వెనుక వస్తున్న బొలెరో వాహనం ఢీకొంది. దీంతో ఢీ కొట్టిన కారు దాని ముందు కారును, అలా ఐదు వాహనాలు ఒకదాని వెనుక ఒకటిగా ఢీ కొనడంతో వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. అయితే, కార్ల యజమానులు తాము మరమ్మతులు చేయించుకుంటామని తెలిపి, నిష్క్రమించారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంతోషం

- నాలుగేళ్లలో అన్ని వర్గాల ప్రజలు సురక్షితం
- అందుకే 'జగనన్నే మా భవిష్యత్'
- వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవన్‌రెడ్డి
- సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు దిశానిర్దేశం



70వ వార్డులో అవగాహన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కార్పొరేటర్ చందు



87వ వార్డులో కన్వీనర్లు, గృహసారథులకు కిట్లు అందజేస్తున్న దేవన్‌రెడ్డి, హర్షవర్ధన్



68వ వార్డులో గృహ సారథులకు కిట్లు అందజేస్తున్న గౌస్, లతీష్

కూర్మన్నపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల కాలంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సురక్షితంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, జేసీఎస్ ఉత్తరాంధ్ర సచివాలయ కన్వీనర్ హర్షవర్ధన్ అన్నారు. సంక్షేమ పథకాల అమలుతో ప్రతీ కుటుంబంలో సంతోషం వెల్లివిరిసిందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఆయనే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ఆయనే తమ భవిష్యత్ అని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. 87వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు వారు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 7వ తేదీ నుంచి ఇంటింటికీ వెళ్లాలని.. ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించి, వారికి పథకాలు అందేలా చేయాలని సూచించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు కిట్లు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్నే మా భవిష్యత్ అనే స్టిక్కర్లను ప్రతి ఇంటి గోడపై అతికించాలని సూచించారు. వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాడపల్లి రామచంద్రరావు, వల్లపూడి ఈశ్వరరావు, కాండ్రేగుల అప్పలనాయుడు, కోమటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

68వ వార్డులో..

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు మిందిలో గుడివాడ అప్పన్న కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ గృహ సారథులు, కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ఎస్.ఎం.డి.గౌస్ పాల్గొని, గృహసారథులకు ప్రచార కిట్లు అందించారు. ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు వార్డు పరిధిలో ప్రతీ ఇంటికి వెళ్లి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పోలవరపు శ్రీహరి, చిట్టిబాబు, ప్రసాద్, టైలర్ ప్రసాద్, పాస్టర్ కృష్ణారావు, సయ్యద్ హుస్సేన్, సంధ్రాన సూకరాజు, నేలపాటి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు.. 'మా నమ్మకం నువ్వే జగన్'

గాజువాక: ఈ నెల 7నుంచి ప్రారంభం కానున్న 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని ప్రతి గడపకు తీసుకెళ్లాలని 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు కోరారు. ఈ కార్యక్రమంపై చట్టివానిపాలెం, ఎల్‌బీఎస్ నగర్, తోకాడ సచివాలయాల పరిధిలో గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రతి గడపకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయాల క్లస్టర్ ఇన్‌చార్జి ఎస్ఎండీ గౌస్, వార్డు నాయకులు పాలఘాట్ కృష్ణ, నీలాతి అచ్చిబాబు, బాబులునాయుడు, చట్టి అప్పలరాజు, రంగాల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ సమాచారం

ఇంజినీరింగ్ షాప్స్ విభాగాధిపతికి అభినందనలు



దుర్గాప్రసాద్‌ను సత్కరిస్తున్న వైఎస్సార్‌టీయూసీ నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఇంజినీరింగ్ షాప్స్ అండ్ ఫౌండ్రీ విభాగం అభివృద్ధికి సహకరించాలని విభాగాధిపతి ఎం.వి.ఎస్. దుర్గాప్రసాద్ కోరారు. నూతన విభాగాధిపతిగా ఆయన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం స్టీల్ వైఎస్సార్‌టీయూసీ నాయకులు ఆయనను కలిసి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంట్ విడి భాగాల తయారీ, భారీ యంత్రాల రిపేర్ పనుల్లో ఇంజినీరింగ్ షాప్స్ ముఖ్య భూమిక వహిస్తోందన్నారు. ఈ ఏడాది కూడా వార్షిక లక్ష్యాల సాధనకు కార్మిక సంఘాలు, ఉద్యోగులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు విభాగం కార్మిక సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వై. మస్తానప్ప, బొడ్డ గోవింద, కర్రి దాలినాయుడు, బి. ఆదినారాయణ, వీరాస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతో ప్రతిఘటించండి

ఉక్కునగరం: విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అస్థిరపరిచేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఐక్య ఉద్యమాలతో ప్రతిఘటించాలని స్టీల్ సీఐటీయూ గౌరవాధ్యక్షుడు జె. అయోధ్యరామ్ కోరారు. న్యూఢిల్లీలో బుధవారం జరిగిన మజ్దూర్ కిసాన్ సంఘ్ మార్చ్‌కు సంఘీభావంగా స్టీల్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఉక్కు టీటీఐ కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ముడి సరుకులను అందించకుండా ఉద్దేశపూర్వకంగా విశాఖ ఉక్కును నష్టాల్లో నెడుతున్నారన్నారు. ప్రభుత్వం సహకరిస్తే పూర్తి సామర్థ్యంతో ప్లాంట్‌ను నడిపి ఏడాదికి రూ. 50 వేల కోట్లు టర్నోవర్ సాధించి, రూ. 9 వేల కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

యూనియన్ అధ్యక్షుడు వై.టి.దాస్ మాట్లాడుతూ కార్మికుల మనోధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని నిర్వీర్యం చేసి ఉత్పత్తి , ఉత్పాదకత లక్ష్యాలను చేరకుండా నూతన వేతనాలు అమలు చేయకుండా మనోవేదనకు గురి చేస్తున్నారన్నారు. నాయకులు కె.ఎం. శ్రీనివాస్, ఎన్. రామారావు ప్రసంగించిన కార్యక్రమంలో డి. కృష్ణమూర్తి, యు. వెంకటేశ్వర్లు, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో కోట్ల మందికి లబ్ధి



మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో కోట్లమంది పేదలు లబ్ధి పొందుతున్నారని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ×గడప గడపకు మన ప్రభుత్వం¥ కార్యక్రమంలో భాగంగా 72వ వార్డులో సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఆయన బుధవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పింఛన్లను సకాలంలో అందించడంపై పలువురు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, పార్టీలు, మతాలు, కులాలతో పని లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, వాసవి నాయుడు, మధు, ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, నాగమణి, జీవీఎంసీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యమే అసలైన సంపద



వైద్య పరీక్షలు చేస్తున్న హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రతినిధులు

అగనంపూడి: ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యాన్ని మించిన సంపద ఉండదని దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల రెక్టార్ వి.మధుసూదన రావు, ప్రిన్సిపాల్ బి.అరుంధతి అన్నారు. ఆరోగ్యం బాగుంటే ఆనందానికి అవధులు ఉండవన్నారు. దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, బిర్లా సన్ లైఫ్ హెల్త్ ఇన్‌స్రూ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ ఉదయం లేచినప్పటి నుంచి పడుకునే వరకు ఆహార నియమాలు పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. కార్యక్రమంలో శరీర అమరిక, బరువు, కొవ్వుశాతం, బయోలాజికల్ ఏజ్‌కు సరిపడా ఉండాల్సిన లక్షణాలు, ఇతర లోపాలను గుర్తించి వారికి కౌన్సెలింగ్ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.మధుసూదన రావు, వివిధ విభాగాల డీన్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి జయంత్యుత్సవాలు



విశేష అలంకరణలో అయ్యప్ప స్వామి



అయ్యప్పను దర్శించుకొంటున్న నాయకులు



విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

అక్కిరెడ్డిపాలెం: అయ్యప్ప స్వామి జయంత్యుత్సవాన్ని నియోజకవర్గంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. షీలానగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మణికంఠ జ్యోతి భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో జరిపించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పాల్గొన్నారు. చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆలయంలో అన్న సమారాధన చేశా =రు సేవా సంఘం ప్రతినిధులు ఎస్.ఆర్.వైద్యనాథన్, డాక్టర్ చరపాక నాగార్జున రాజు, డాక్టర్ శీలంశెట్టి విశ్వేశ్వరరావు, నంబారు రాజు తదితరులు పాల్గొన్నారు. స్వామి అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్.ఎ.నాయుడు, కార్యదర్శి శేషగిరిరావు, అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు అదపాక వెంకటరమణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. విశ్వజ్యోతి భజన మండలి బీహెచ్‌పీవీ టౌన్‌షిప్ వారి భజన కార్యక్రమం, కోలాటం ఆకట్టుకున్నాయి.

2 వేల మందికి వైద్యసేవలు

ఆలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో సుమారు 2 వేల మందికి వైద్యపరీక్షలు చేశారు. బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలతో పాటు ఆర్‌కే డెంటల్ కేర్ ఆధ్వర్యంలో దంతపరీక్షలు, డాక్టర్ పావనీస్ బెస్ట్ విజన్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేసి, మందులు అందించారు. డాక్టర్ మీనాక్షి, డాక్టర్ బ్రహ్మేంద్ర నాయక్, డాక్టర్ స్మిత తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా అష్ట ద్రవ్య గణపతి హోమం

ఉక్కునగరం: స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో ఉత్తర నక్షత్రం సందర్భంగా ఉదయం 6 గంటలకు అష్ట ద్రవ్య గణపతి హోమం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. 7 గంటలకు నవఫలాభిషేకం చేశారు. అనంతరం పుష్పాలతో విశేషాలంకరణ చేశారు.

కాకతీయ జంక్షన్‌లో..

గాజువాక: బీసీ రోడ్ కాకతీయ జంక్షన్‌లో హరిహర పుత్ర శబరి పీఠం సభ్యుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. వేలాది మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, నర్సింహపాత్రుడు, భూపతిరాజు సుజాత, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చిన తల్లి,వైఎస్సార్‌సీపీ 65వ వార్డు నాయకుడు మద్దాల అప్పారావు అయ్యప్పను దర్శించుకున్నారు.

నిర్వాసిత గ్రామాల్లో పండగ సందడి



అమ్మవారికి ఉపారం పెడుతున్న భక్తులు

పెదగంట్యాడ: ఈ నెల 10న వైభవంగా నిర్వహించనున్న పెంటమాంబ అమ్మవారి పండగ నేపథ్యంలో నెల్లిముక్కు గ్రామ పంచాయతీలోని 14 నిర్వాసిత గ్రామా ల్లో పండగ సందడి కనిపిస్తోంది. పెంటమాంబ ఆలయ సముదాయంలోని కుంచుమాంబ, దుర్గాలమ్మ, మహాశక్తి, పోలమ్మ, భూలోకమ్మ అమ్మవార్లకు రోజూ విశేష పూజలు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఘటాలను ఊరేగిస్తున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పులి వెంకటరమణారెడ్డి, గొందేశి మహేశ్వరరెడ్డి, గొందేశి సత్యారావు, గొందేశి అప్పలరెడ్డి, శ్రీనివాసరావు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

'విశాఖ ఉక్కును అమ్మడం దారుణం'




మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: దేశంలోనే ఎంతో పేరుపొందిన విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్‌పరం చేయాలనుకోవడం దారుణమని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన ఉక్కు రిలే నిరాహార దీక్షల్లో 783వ రోజు బుధవారం సింటర్ ప్లాంట్ విభాగ కార్మికులు పాల్గొన్నారు. ఏళ్లు గడుస్తున్నా ఉక్కు ఉద్యమాన్ని నిరాటంకంగా కొనసాగించడం కార్మికుల పోరాట పటిమకు నిదర్శనమన్నారు. కార్మికులు, నిర్వాసితుల ప్రాణత్యాగాలతో నిర్మించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేట్‌పరం కానివ్వబోమని స్పష్టం చేశారు. ప్రధాన పార్టీల నాయకులతో త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉక్కు పోరాటంలో పాల్గొని, పరిశ్రమను కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

దళితజన బాంధవుడు జగ్జీవన్‌రామ్

- పదవులకే వన్నె తెచ్చిన నాయకుడు
- కొనియాడిన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి
- ఘనంగా బాబూజీ జయంతి



భెల్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జీఎం (ఆపరేషన్స్) గౌరీ శంకర్



బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

పెదగంట్యాడ: అణగారిన వర్గాల ఆశాదీపం, దళిత జన బాంధవుడు బాబు జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. భారత ఉపప్రధానిగా ఆయన అందించిన సేవలు మరువలేమన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని జగ్జీవన్‌రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెదగంట్యాడలోని ఎస్సీ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. గంట్యాడ గురుమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, మార్టుపూడి పరదేశి, మహేశ్వరరెడ్డి మస్తానప్ప, కాకినాడ అప్పారావు, గంట్యాడ పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక బీసీ రోడ్డులోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జగ్జీవన్‌రామ్ జయంతిని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ మంత్రి పదవులు చేపట్టి, వాటికి వన్నె తెచ్చిన మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో పల్లా చినతల్లి, రాజాన వెంకటరావు, గంట్యాడ గురుమూర్తి, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- పెదగంట్యాడ జగ్జీవన్‌రామ్ కాలనీలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- కూర్మన్నపాలెం: కూర్మన్నపాలెం ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఉడా ఫేజ్–1లోని రత్న ఫంక్షన్ హాల్లో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు మాటూరి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు, దువ్వాడ సీఐ శ్రీనివాసరావు తదితరులు జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడారు. అనంతరం సీఐ శ్రీనివాసరావును, 86వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దామా సుబ్బారావును, ఇటీవల డాక్టరేట్ పొందిన పాల్తేటి పెంటారావును, జొన్నకూటి విజయకుమార్, బలిరెడ్డి నాగేశ్వరరావును, మాటూరి శ్రీనివాసరావును సత్కరించారు.
- అక్కిరెడ్డిపాలెం: భెల్ సివిల్ అడ్మిన్ బిల్డింగ్ వద్ద గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి సంస్థ జీఎం ఇన్‌చార్జి జి.జితేందర్ రెడ్డి, జీఎం (ఆపరేషన్స్) సి.గౌరీ శంకర్ తదితరులు నివాళులర్పించారు. అధికారులు కందపాల్, పాత్రో, పి.కె.మిశ్రా, జి.చంద్రశేఖర్, కొల్లి దేముడు, ఉరుకూటి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.
- 69వ వార్డు హరిజనజగ్గయ్యపాలెం, తుంగ్లాంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఈగలపాటి యువశ్రీ, పెట్ల అప్పారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.
- అగనంపూడి: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని గాజువాక టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తి తిలక్ ప్రదీప్ ఆధ్వర్యంలో పెదమడక కూడలిలో నిర్వహించారు. కర్రి దోశేంద్ర, నిర్వాసితుల సంఘం నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి ఎరుగని పార్లమెంటేరియన్

ఉక్కునగరం: జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. జగ్జీవన్ రామ్ పార్కులో జరిగిన కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ సెల్ చైర్మన్ డాక్టర్ ఎం.ఎస్. ప్రసాద్ నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఓటమి ఎరుగని పార్లమెంటేరియన్‌గా, రక్షణ మంత్రిగా, రైల్వే మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, కమ్యూనికేషన్ల మంత్రిగా ఎనలేని కీర్తి ప్రతిష్టలు ఆర్జించారన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బయ్యే మల్లయ్య, ఐఆర్ జీఎం కె. సంజీవరావు, లైజన్ ఆఫీసర్ వి. తిరుపతిరావు, వివిధ సంఘాల నాయకులు డి. ఆదినారాయణ, కె.ఎస్.ఎన్. రావు, వై.టి.దాస్, నీరుకొండ రామచంద్రరావు, వై. మస్తానప్ప తదితరులు పాల్గొన్నారు .